ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 26.02.2025 సమయం : 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో భాగంగా ఈ ఉదయం ప్రధానమంత్రితో సమాపేశమయ్యారు.
2. రాష్ట్రంలో ఎమ్.ఎల్.సి ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత , లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ భరోసా నిధులు అందిస్తామని మంత్రి అనసూయ సీతక్క చెప్పారు.
3. ఎస్.ఎల్.బి.సిలో చిక్కుకుపోయిన ఎనిమిది మంది కార్మికులను కాపాడేందుకు అధికారులు చేపట్టిన సహాయక చర్యలు ఈరోజు కొనసాగుతున్నాయి.
4. రాష్ట్రవ్యాప్తంగా ఈవేళ శివరాత్రి పర్వదినం జరుపుకుంటున్నారు.
5. రేపు జరిగే ఎమ్.ఎల్.సి ఎన్నికల పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.

**CM MEETS PM:**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో రాష్ట్ర ముఖ్యమంత్రి A రేవంత్ రెడ్డి ఈ రోజు ఢిల్లీలో సమావేశం అయ్యారు. రాష్ట్ర IT, పరిశ్రమల శాఖ మంత్రి D శ్రీధర్ బాబు కూడా ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతి కుమారి , ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి నాయుడు , DGP జితేందర్ కూడా ఆయన వెంట ఉన్నారు. SLBC టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు జరుగుతున్న సహాయక కార్యక్రమాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రధానికి వివరించినట్లు వెల్లడైంది. రాష్ట్రానికి సంబంధించి పెండింగులో ఉన్న పలు ప్రాజెక్టుల అనుమతుల విషయం కూడా ప్రస్తావించినట్లు తెలిసింది. హైదారాబాద్ మెట్రో విస్తరణ , మూసి పునరుజ్జీవన ప్రాజెక్టులు, రీజనల్ రింగ్ రోడ్డు , ఫ్యూచర్ సిటీకి సహకారం వంటి వాటికి కేంద్ర ప్రభుత్వ సహకారం కోరినట్లు తెలిసింది. సమావేశం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

MSL

**ఆత్మీయ భరోసా:**

ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను అందించనున్నట్లు పంచాయితీ రాజ్ శాఖ మంత్రి అనసూయ సీతక్క చెప్పారు. ఎన్నికల కోడ్ అమలులో లేని ఉమ్మడి మహబూబ్నగర్ , రంగారెడ్డి జిల్లాలలో 66 వేల మంది పైగా లబ్ధిదారులకు 39 కోట్ల 74 లక్షల రూపాయియాలపైగా మొత్తాన్ని మంత్రిత్వ శాఖ విడుదల్ చేసింది. ప్రతి మండలంలోని ఒక పైలెట్ గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి 18 వేల 180 మంది ఉపాధి కూలీల ఖాతాల్లో ఆరు వేల రూపాయిల్ చొప్పున గత జనవరిలో ప్రభుత్వం జమచేసింది. అయితే ఎన్నికల కోడ్ అమలులోకి రావటంతో , కోడ్ అమలులో లేని ఉమ్మడి మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాల్లో ఈరోజు 66 వేల మందికి పైగా బ్యాంకు ఖాతాల్లో ఆరు వేల రూపాయిల చొప్పున నిధులను జమ చేశారు. దీంతో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఇంత వరకు 83 వేల మందికి పైగా లబ్ది చేకూరింది.

**----MSL**

**SLBC:**

శ్రీశైలం ఎడమ గట్టు కాల్వ సొరంగం – SLBC లో చిక్కుకుపోయిన 8 మంది కార్మికులను కాపాడేందుకు NDRF, SDRF బృందాలు నిర్విరామంగా కృషి చేస్తున్నాయి. సొరంగంలో సుమారు 13 అడుగుల వరకు బురద నీరు ఉండడంతో సహాయక కార్యక్రమాలకు ఆటంకం కలుగుతోంది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఇండియన్ మెరిడియన్ కమాండో ఫోర్స్ –మార్కోస్ ను రంగంలోకి దింపుతోంది. ప్రస్తుతం ప్రమాద స్థలానికి 15 మీటర్ల దూరంలో సహాయక బృందాలు ఉన్నట్లు తెలుస్తోంది. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పరిశీలిస్తున్నారు.

పిటిసి, నాగర్ కర్నూల్

**యూరియా-తుమ్మల**

రాష్ట్రానికి అదనంగా యూరియా ఇచ్చామంటున్న బీజేపీ నాయకుల ప్రకటనల్లో వాస్తవంలేదని, రాష్ట్ర ప్రభుత్వం కోరినదానికి, సరఫరా చేసిన దానికి పొంతనలేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. | యాసంగికి 8.54 లక్షల టన్నులు ఇస్తామన్న కేంద్రం 6.81 లక్షల టన్నులు మాత్రమే ఇచ్చిందని చెప్పారు. యూరి యాపై నిన్న సచివాలయంలో అధికారులతో ఆయన సమీక్షిస్తూ| ప్రస్తుతం 1.14 లక్షల టన్నులు యూరియా నిల్వ ఉందని | 40 లక్షల టన్నులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వచ్చే నెల కోసం 1.80 లక్షలు సరఫరాకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్లు మంత్రి చెప్పారు.
డెస్క్

**<u>వైస్ చైర్మన్ ను తొలగింపు</u>**

యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్ ను పదవి నుంచి తొలగిస్తూ హైకోర్టు తీర్పు చెప్పింది. ఆయన స్థానికత ఆలేరు మార్కెట్ కమిటీ పరిధిలో కాకుండా మోత్కూర్ మార్కెట్ కమిటీ పరిధిలో ఉన్నట్లు దాఖలైన వ్యాజ్యాన్ని విచారించిన మీదట న్యాయమూర్తి జస్టిస్ టి..మాధవిదేవి ఈ తీర్పు వెల్లడించారు. మార్కెట్ కమిటీ పరిధిలోని గ్రామస్తులు మాత్రమే పదవికి అర్హులని అంటూ ఆయనను వైస్ చైర్మన్ పదవి నుంచి తొలగిస్తున్నట్లు తీర్పులో పేర్కొన్నారు.
**పిటిసి, యాదాద్రి..భువనగిరి**

ఇంటర్- కామారెడ్డి
కామారెడ్డి జిల్లాలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల కోసం 48 కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రతి కేంద్రంలో ఛీప్ సూపరింటెండెంట్ , శాఖా సంబంధిత అధికారి ఉంటారని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ చెప్పారు. రెండు ఫ్లైయింగ్ స్క్వాడ్ లు , 6 సీటింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేశామని సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన చెప్పారు. పదో తరగతి వార్షిక

పరీక్షల కోసం జిల్లాలో 64 కేంద్రాలను సిద్ధం చేశామని , 3 ఫ్లైయింగ్ స్క్వాడ్ లు, 12 సిటింగ్ స్క్వాడ్ లను నియమించినట్లు చెప్పారు.
పీటీసీ...కామారెడ్డి

**కామన్ లీడ్**

కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ పట్టభద్రుల , ఉపాధ్యాయుల; నల్లగొండ-ఖమ్మం- వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ రేపు జరుగుతుంది. ఇందుకోసం ఏర్పాట్లు పూర్తయ్యాయి. పోలింగ్ కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు విధించారు. కాగా ఎన్నికల ప్రచారం నిన్నటితో ముగిసింది. కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వి.నరేందర్‌రెడ్డి తరపున ముఖ్యమంత్రి రేవంత్‌తో పాటు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు ప్రచారం నిర్వహించారు. బీజేపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి మద్దతుగా కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి , బండి సంజయ్, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రచారం చేశారు. బీఎస్పీ తరపున ప్రసన్న హరికృష్ణ బరిలో ఉన్నారు.
డెస్క్

**MLC-KARIMNAGAR**

రాష్ట్ర శాసన మండలికి కరీంనగర్-ఆదిలాబాద్-మెదక్-నిజామాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ స్థానాల ఎన్నికల పోలింగ్ కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. జిల్లాలోని 85 పట్టభద్రుల, 18 ఉపాధ్యాయ పోలింగ్ స్టేషన్ లకు పోలింగ్ సామాగ్రి పంపిణి కొనసాగుతోంది.
PTC, KRMNR

**శివరాత్రి లీడ్**

ఈరోజు శివరాత్రి పర్వదినం సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాలలోని శైవక్షేత్రాలు , ఆలయాలు భక్తులతో కిటకిటలాడతున్నాయి. వేకువ జామునుంచే భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకొని

ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆలయాల వద్ద త్రొక్కిసలాట అవాంఛనీయ సంఘటలనకు ఆస్కారం లేకుండా గట్టిభద్రత ఏర్పాటు చేస్తున్నారు.

డెస్క్

**వేములవాడ-శివరాత్రి**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన శివమాలధారులు, భక్తుల హరహర మహాదేవ నామస్మరణతో ఆలయం మారుమోగుతోంది.భక్తులు ధర్మగుండంలో పవిత్ర స్నానాలు చేసి స్వామి వారిని దర్శించుకుంటున్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఆర్జిత సేవలు రద్దయ్యాయి. భక్తులు లఘు దర్శనలకు మాత్రమే అనుమతించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున బీసీ సంక్షేమ , రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పట్టువస్త్రాలు సమ ర్పించారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరపును అర్చకులు, శృంగేరి శారదాపీఠం పక్షాన రాధాకృష్ణశర్మ పట్టు వస్త్రాలు సమర్పించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వేములవాడ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్నారు.

పీటీసీ....సిరిసిల్ల

**కరీంనగర్ -శివరాత్రి**

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా కరీంనగర్ లోని పాత బజార్ గౌరీ శంకర ఆలయంలో , కరీంనగర్ శ్రీ రాజ రాజేశ్వరీ అమ్మవారి ఆలయంలో రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా శివరాత్రి సందర్భంగా మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తో కలిసి మృత్యుంజయ మహా దేవాలయం LMD కాలని స్వామి వారిని దర్శించుకున్నారు. మంత్రి ప్రభాకర్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ , సంక్షేమ పథకాలు అమలు నిర్విఘ్నంగా కొనాసాగాలని , ఆ మహాదేవుని ఆశీస్సులతో మంచి వర్షాలతో పాడి పంటలతో వృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

పీటీసీ...కరీంనగర్

**ఎమ్మెల్సీ-ములుగు**

ములుగు జిల్లాలో  ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్    కోసం 9 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు   జిల్లా   కలెక్టర్ టీఎస్ దివాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయ నియోజకవర్గంలో 628  మంది ఓటర్లు  ఉన్నారని  పేర్కొన్నారు.

పీటీసీ....ములుగు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రేపు జరిగే     ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని    జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. కొత్తగూడెం శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాలలోని ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రం నుంచి     పోలింగ్ సిబ్బందికి వాటిని అందచేస్తున్నారు.

పీటీసీ...భద్రాద్రి కొత్తగూడెం

**MLC ASF:**

ఆసిఫాబాద్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కోసం 17 కేంద్రాలు ఏర్పాటు చేశారు. 6 వేల 607 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవలసి ఉందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే చెప్పారు. ఈ పోలింగ్ నేపధ్యంలో నిన్న సాయంత్రం నుంచి మద్యం దుకాణాలు మూసివేశారు.

PTC, ASF

వరంగల్...శివరాత్రి

వరంగల్ జిల్లాలో ప్రముఖ శైవ క్షేత్రాలలో భక్తులు మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. వరంగల్ నగరంలోని కాశీ విశ్వేశ్వర దేవాలయం , కోటిలింగాల ఆలయం, ఖిల్లా వరంగల్ లోని శంభు లింగేశ్వర దేవాలయం , నల్లబెల్లి మండలంలోని గుండ్లపహాడ్ రాజరాజేశ్వర దేవాలయంతో, పాటు పలు ఆలయాల్లో తెల్లవారుజాము నుంచే అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేస్తున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

పీటీసీ..వరంగల్

హనుమకొండ జిల్లాలోని చారిత్రక వేయి స్తంభాల రుద్రేశ్వర స్వామి దర్శనానికి భక్తుల దాదాపు రెండు కిలోమీటర్ల మేర బారులు తీరారు. జిల్లాలోని అయినవోలు క్షేత్రంలోనూ , సిద్దేశ్వర స్వామి ఆలయంలోనూ మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. కాగా, వేయి స్తంభాల గుడి ప్రాంతంలో నేడు, రేపు ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నారు.

పీటీసీ...వరంగల్